# కైవల్యం



టి. శ్రీవల్లీరాధిక

# కైవల్యం

కవితా సంపుటి

టి. శ్రీవల్లీ రాధిక

ప్రమథ పబ్లికేషన్స్
హైదరాబాదు

**KAIVALYAM**

Poetry by **T. Srivalli Radhika**

© T. SriValli Radhika

*First Edition* : 2011

*Price* : Rs. **60/-**

*For Copies* :
**T. Srivalli Radhika**
5-4-345, Road No. 5
Kamala Nagar, Vanasthalipuram,
Hyderabad - 500 070
Ph : 040 - 2412 4124

**All leading Book shops**

*Cover Design* :
**Bapu**

*Book Production* :
**T. Muralidhar Gowd**
**9393 176 552**

*DTP* :
**K.B.T. Kondaiah**

*Published by* :
**Pramatha Publications**
Hyderabad - 500 070

*Printed at :*
**Karshak Art Printers**
(*Multicolour Printers & Designers*)
40-APHB, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040-2761 8261



# మానసిక సంచారాల మాలికతో వాస్తవికతను అలంకరించిన శ్రీవల్లీ రాధిక

**డా॥ అద్దేపల్లి రామమోహనరావు**

ప్రపంచ గమనమంతా మానవుని మనోవ్యాపారంమీద ఆధారపడి ఉంది. సన్నివేశాల్ని తయారుచేసేది, మానవుని మనస్సే. ప్రపంచం ప్రతిబింబించేది, మనస్సుమీదనే. అనుకూల, ప్రతికూలాది అనంత భావ సంకీర్ణతతో మనస్సు మనిషిని నడిపిస్తుంది. కవిత్వాన్ని సన్నివేశాలమీదుగానూ నడిపించవచ్చు. మనశ్చలనాలమీదా నడిపించవచ్చు. శ్రీవల్లీ రాధికకు మనస్సుమీదుగా నడిపించడం ఆసక్తికరం. ఆమె ప్రత్యేక ముద్రకూడా ఈ ధోరణిమీదనే ఆధారపడి ఉంటుంది. 'కైవల్యం' అనే పేరు, ఆమెకుగల ఆధ్యాత్మిక ప్రేరణకు సంబంధించిందే అయినా, 'కైవల్యం' అనేది 'కేవలం' అనే పదంమీదనుండే వచ్చింది కావడంచేత, ఆ 'కేవలం' మనస్సుకే అన్వయించే అంశం. ఈ సంపుటిలోని కవితలు చాలావాటిలో మనస్సు కేంద్రీకరణ కనిపిస్తుంది.

ప్రారంభ కవితయే మనస్సు గురించినది. ఈ మనస్సుని సరిచేసుకోవడం మానవుడికి ఎప్పుడూ సాధ్యమయ్యే పనికాదు. అందుకు కవయిత్రి చెప్పిన కారణాలు, కుతూహలకరంగా ఉన్నై. మనస్సుని ఏ మార్గంలో నడిపించదలచుకున్నా, అందులోనించే వైరుధ్యాల్ని సృష్టిస్తుంది. ఉదాహరణకి, మనస్సుకి ఆర్ద్రతనే అలవాటు చేస్తే, ఏమవుతుంది? పోనీ, నవ్వడమే అలవాటు చేస్తే ఏమవుతుంది?

*'కన్నీళ్ళు కార్చడం నేర్పామంటే*
*ప్రతి చిన్న కారణానికీ*
*కదలికదలి ఏడుస్తుంది*
*నవ్వడం నేర్పామంటే*
*ప్రపంచంలో నవ్వదగిన విషయాలు దొరకక*
*నిరాశపడుతుంది'.*

అంటే 'మనస్సు'కి ఏ అంశాన్ని ప్రధాన ప్రేరణగా ఇచ్చినా, ఆ అంశపు పరాకాష్ఠ చూడాలనుకుంటుంది. అందుకే–

'కాస్తంత చురుకుదనం నేర్పామంటే
చుక్కల్ని తాకివస్తానని గొడవ చేస్తుంది
భరించలేక పరాకు నేర్పితే
పక్కనే ఉన్న ఆనందాన్ని కూడా
అందుకోలేని పిచ్చిదౌతుంది'.

ఈలాటి రెండు పరాకాష్ఠల మధ్య మనిషిని సన్నటి అంచుమీద నడిపించే మనస్సుని అదుపులోకి తేవడం ఎలా అని ఆలోచించినా, ఆ పనికి, జీవితం కూడా సరిపోదు. ఇలా ముగిస్తుంది రచయిత్రి–

'గుప్పెడంత మనసు
దానిగురించి ఆలోచించడం మొదలుపెట్టామా
బతుకంతా దానికే సరిపోతుంది
ఎందుకొచ్చిన గోల అని వదిలేశామా
బతుక్కి అర్థమే లేకుండా పోతుంది'

జీవితంలో మనకి తారసపడ్డ కొందరు అతిలక్షణాలున్న వాళ్ళను చూస్తే నాకు అటువంటి గుణం లేదు గదా అని ఆనందిస్తాం. ఎందుకంటే వాళ్ళని అందరూ నిరసిస్తారు కాబట్టి. కాని, దాని వెంటనే ఒక అసంతృప్తి అంశంకూడా ఉంటుంది. దాన్ని పట్టుకున్న 'రాధిక' భావాల వైచిత్రి, వాస్తవికతతోపాటు సర్వజన సామాన్యమైనది.

'ఒళ్ళంతా కదిలేలా విరగబడి నవ్వే
ఆడపిల్లని చూస్తే
అంత వెకిలితనం నాకు లేదుగదా అన్న ఉపశమనం
అంతలోనే...
అంతటి ఆనందమూ
నా కెపుడూ కలగలేదేమో అన్న అనుమానం...

అసలు సమస్యే లేని చోటకూడా
అదుపులేకుండా రెచ్చిపోయే ఆవేశపరుల్ని చూస్తే,
ఒకింత అసహనం
మరొక వైపున



అణచివేతలనీ, అరాచకాలనీ పట్టించుకోని
అలసత్వం నాలో నిండిపోయిందేమోనన్న కలవరం...

అశ్లీలపు యోచనలనూ
అసలు బిడియంలేని పోకడలనూ చూచినప్పుడు
అలలై ఎగసిపడే కంపరం...
మరొక పక్కన
అత్యంత సహజమైన ఆకాంక్షలకూ
నా హృదయం
స్పందించడం లేదేమోనన్న సందేహం!

ఇలాంటి రెండు కొసలకీ, మంచి పదాలు ప్రయోగించింది ఈ కవయిత్రి. ఒకటి 'లాలసత', రెండోది 'రసహీనత'. ఈ రెంటి మధ్యగా సమతూకంగా నడవడం, ప్రతి సన్నివేశంలోనూ కత్తిమీది సాము. వ్యక్తిత్వ వికాసమంతా దీనిపైనే ఆధారపడి ఉంది. ఇలాంటి వైరుధ్యాలనుండి 'విముక్తి'కి, ఈ కవయిత్రి, ఆధ్యాత్మిక మార్గాన్ని గూర్చి చెప్తుందిగాని, అది ఆమె వ్యక్తిగతమైన విషయం. కాని, మనోమథనం, దాని నుండి వచ్చే పరిష్కారమే జీవితానికి అన్వయించే సాధారణాంశం.

80లలో ఉత్తేజితమైన స్త్రీవాదం, ప్రపంచీకరణ తర్వాత, సిద్ధాంతపరమైన ఉద్ఘాటనలు బలహీనపడి, జీవన వాస్తవికతాపరమైన, వైవిధ్య చిత్రణతో వికసించడం ప్రారంభమైంది. శ్రీవల్లీ రాధిక, ఈ కవితా సంపుటిలో స్త్రీగా తన అనుభవాలగురించి, స్త్రీ అస్తిత్వాన్ని గురించి, కొన్ని కవితలు రాసింది. వీటిలో, తన అభివ్యక్తి ప్రత్యేకతతో స్త్రీ జీవిత చిత్రణ జరిగింది. 'నా ఇల్లు' అనే కవితను పరిశీలించవలసి ఉంది. చిన్ననాటి నుండి ఎటువంటి 'అదుపు' అన్ని కోణాల్నించి తీవ్రంగా ఉంటుందో, ఈ కవిత చెప్తుంది. ఇందులోని ప్రతి వాక్యమూ, సూక్ష్మమైన భావానికి తగిన అభివ్యక్తిని కలిగి ఉంది.

'అక్కడ
నా అలసటని అనుమానంగా
ఆలోచనని అపహాస్యంగా చూస్తారు
నా ఆదుర్దాని అనవసరంగా

అశ్రువుల్ని అనర్థంగా భావిస్తారు...
గడియారంలో అన్నిటికన్నా పెద్దముళ్ళు
నా కాళ్ళకన్నా వేగంగా తిరిగితే
అసహనం చూపిస్తారు...
చిగురు కొమ్మనుండి పూవు రాలిన శబ్దం
నా మాటకన్నా సుతిమెత్తగా ధ్వనిస్తే
చిరాకు పడతారు...'

ఇంతకంటె, అదుపులోని సూక్ష్మతని వెలువరించడం అసాధ్యం. ముగింపుని, తిరుగుబాటుగానో, అదుపు చేసిన వాళ్ళని నిందించడంగానో, చెయ్యదు. ఒక వాస్తవిక పరిస్థితి చెప్పడమే రచయిత్రి లక్ష్యం. దాని నుండి ఎవరు ఎటువంటి పరిష్కారం తీసుకోవాలన్నా, అది, విభిన్న మనస్తత్వాల మీదనే ఆధారపడి ఉంటుంది. స్త్రీవాద సిద్ధాంత కాలంలో, తప్పని సరిగా ప్రతి కవితలో ఏదోవిధమైన నిరసన, వ్యక్తులమీదనో, వ్యవస్థమీదనో ప్రతిఘటనాత్మకమైన అసహనం కనిపించేది. కాని, స్త్రీ చైతన్య పూర్వకమైన చిత్రణ ఈనాటి స్త్రీలు రాసే కవితల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ పై కవితలో ముగింపు ఇలా ఉంది.

'అపనమ్మకం నిలువునా తొలిచేస్తున్నా
అదే నా యిల్లని నన్నందరూ నమ్మమంటారు'

ఇలాంటి సాదా సీదా ముగింపులోనే మనస్సుకి ఆలోచన కలిగించే లక్షణం ఉంటుంది.

స్త్రీ, వ్యక్తిత్వం చిన్ననాటి నుండి అందరిమాటలవల్లా, సంకుచితస్థితిలో ఉంటేనే అది అందమనీ, ఆకర్షణీయమనీ, గొప్ప విషయమనీ, హృదయపూర్వకంగా నమ్మకం కలిగిస్తుంది. దీన్నించి బయటపడి విస్తృత చైతన్యం పొందడం చాలా కష్టసాధ్యం. ఈ క్రమాన్ని మనస్తత్వపు సూక్ష్మాంశంలోకి వెళ్ళి, రాధిక రాసిన 'ఆత్మజ్ఞానం' అనే కవిత, ప్రశంసనీయంగా ఉంది.

'ఆధారం కోరుకునే లతతో పోలిస్తే
నాకు ఒకప్పుడు ఆనందంగానే ఉండేది...
ఒక్కరోజులో వాడే
కుసుమానివి నీవంటే



కాబోలనిపించేది...
అబలనన్నమాట అతి సహజంగా వినిపించేది
అతి సుకుమారినన్న వ్యాఖ్యలో
అసత్యమేమీ లేదనిపించేది...'

ఆమెకి హఠాత్తుగా, తనను గూర్చిన సత్యం స్ఫురించింది. ఎన్నో పురాణ పాత్రలు కూడా ఆమెకు కొత్త చైతన్యాన్నిచ్చినై.

'అందాల నదితో పోలిస్తే
ఆనందించే తత్వం మారింది...
నన్ను నేనొక మహార్ణవంగా
భావించుకున్నప్పుడు మాత్రమే
నా మనసు శాంతిస్తోంది.

సాధారణంగా సముద్రుడు మగవాడుగా, నదిని స్త్రీగా పోలుస్తారు. స్త్రీ, సముద్రం కావడానికి తగిన శక్తిలేదంటారు. కాని నిజాన్ని గ్రహించి, చైతన్య విస్తృతికి ఎంతో అవకాశం ఉందని గ్రహించిన తర్వాత, ఇంక ఆ పోలిక స్త్రీకి రుచించదు. ఎదుగుదల మీద స్పృహ అక్కణ్నించే ప్రారంభమౌతుంది. ఈ కవిత ఆ అవగాహన నిస్తుంది.

'నాకు కావల్సిందే' అనే చివరి కవితలో, కవయిత్రి తనకిష్టమైన, తాత్త్వికమైన ఒక ధ్వన్యర్థాన్ని కూడా స్ఫురింపజేసే శిల్పం ఉంది. కాని, బలహీనతను బలంగా భావించుకుని, క్రమంగా లొంగిపోయి, ఇక అందుకే నిబద్ధురాలైపోయిన ఒక స్త్రీ మనస్తత్వావిష్కరణ బలంగా జరిగింది. తనను ప్రేమిస్తున్న ఒక మగవాణ్ణి తన చుట్టూ తిరిగే వాణ్ణి ఒక ఆట ఆడించాలనే కొంటె ఉద్దేశంతో బయల్దేరి క్రమంగా ఎలా మానసికంగా బంధింపబడిందో, అతణ్ణించి తప్పించుకుని పోలేకపోయిందో ఈ కవిత చెప్తుంది. కొందరు ఆమెని అతనివద్దకు వెళ్ళవద్దని హెచ్చరిస్తారు. కాని, ఆమె ధైర్యం ఎలా ఉందంటే–

'అన్యాయమైపోతానన్న వారి భయాలకు
నేను నవ్వుకున్నాను
నా హద్దులు నాకు తెలుసునంటూ
కసురుకున్నాను...'

చివరికి జరిగింది, తానే లొంగిపోవడం.

'ఆడిద్దామనుకున్న నేనే ఆట బొమ్మనయ్యాను
నాకే తెలియనంత వేగంగా
అతని మోహంలో చిక్కుకున్నాను'

మోహం సుడిగుండంలాంటిది, అంతు తెలియని ఊబిలాంటిది. చివరికి నిజస్వరూపాన్ని తెలుసుకుంది. అప్పటికే తాను ఓడిపోయింది.

'అతన్ని వదిలి బతికే వీలేలేకుండా
నా దేహభావనని కాల్చేశాడు
మరొకరిపై మరులనేవే కలగకుండా
నా మనసునే మాడ్చేశాడు'

మనస్సుమీదుగా ఆలోచించడం రాధిక కవితల్లోని కేంద్ర బిందువు. ఆ మనస్సులోని పరిణామాల్ని సూక్ష్మంగా గమనించే విధంగా, వాస్తవికతను మలుచుకోవడం ఆమె నేర్పు. ఒక విభిన్నత కలిగిన శ్రీవల్లీ రాధికను అభినందిస్తూ, ఈ అంశాన్నే ఇంకా ఇంకా విస్తృతం చేసి, ప్రత్యేకత సాధించాలని కోరుతున్నాను.



# కృతజ్ఞతలు

**జీ**వితంలో కొన్ని మలుపులు మన ఆలోచనా ధోరణిని పూర్తిగా మార్చేస్తాయి. ప్రాపంచిక విషయాలలోని లోటుని, అసంపూర్ణతనీ గుర్తించడంవల్ల ఏర్పడే మలుపులు కొన్నయితే, ఓ సంఘటనో, సద్గురువో మనకి ఎదురవడంవల్ల కలిగిన కొత్త అవగాహనతో ఏర్పడేవి మరికొన్ని. బహుశా మొదటివి వైరాగ్యానికీ, రెండోవి జ్ఞానానికీ బీజాలు వేస్తాయేమో!

అలాంటి ఒక మలుపులో వ్రాసిన కవిత "కైవల్యం". వ్యక్తిగతంగా నా జీవితాన్ని గురించీ, మనసుని గురించీ, అలాగే ప్రపంచాన్ని గురించీ అంతకు ముందు కలిగిన భావాలు వేరు. ఆ తర్వాత కలుగుతున్న భావాలు వేరు.

ఆ వ్యత్యాసాన్ని ఈ పుస్తకంలో పట్టి వుంచుదామన్న ఉద్దేశంతోనే బాగా పాతవైనప్పటికీ, "కైవల్యం" కి ముందు వ్రాసిన నాలుగు కవితల్ని కూడా యిందులో చేర్చడం జరిగింది. అవికాక మరొక పాతిక కవితలు. మొత్తం ముప్ఫై. వీటిని యిలా పుస్తకరూపంలో తేవడానికి సహకరించిన వారందరికీ నేను కృతజ్ఞురాలిని.

ముఖ్యంగా, ప్రకటన విడుదల చేయడం ద్వారా ఆర్థికంగా సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధాల శాఖ వారికీ, తాను రచించిన చిత్రాన్ని ఈ సంకలనానికి ముఖచిత్రంగా అలంకరించుకునేందుకు అనుమతించిన శ్రీ బాపు గారికీ, ఈ సంకలనం లోని కవితలపై తమ అభిప్రాయాలను వ్రాసి యిచ్చి. ఆశీర్వదించిన బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారికీ, శ్రీ అద్దేపల్లి రామమోహనరావు గారికీ, శ్రీ తనికెళ్ళ భరణి గారికీ, ప్రచురణ బాధ్యతలు స్వీకరించిన స్నేహితులు శ్రీ తాళ్ళపల్లి మురళీధర గౌడు గారికి, అందంగా ముద్రించి యిచ్చిన కర్షక్ ఆర్ట్‌ప్రింటర్స్ అధినేత శ్రీ జగన్మోహనరెడ్డి గారికి నా కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు.

కవితలన్నిటికీ మొదటి శ్రోతలయి, తమ అభిప్రాయాలూ, ఒక్కోసారి సవరణలూ కూడా చెప్పిన చిరంజీవి మోహనకీ, చిరంజీవి మయూఖకీ నా ఆశీస్సులు అందజేస్తూ, ఆదిమధ్యాంతరహితుడూ, ఆనందస్వరూపుడూ అయిన శ్రీమన్నారాయణునికి ఈ కవితా సంకలనాన్ని సమర్పిస్తున్నాను.

***టి. శ్రీవల్లీ రాధిక***

# విషయ సూచిక


1. గుప్పెడంత మనసు ---------------------------- 11
2. నా ఇల్లు ---------------------------- 12
3. ప్రకృతి ---------------------------- 14
4. ఆత్మ జ్ఞానం ---------------------------- 17
5. కైవల్యం ---------------------------- 20
6. అనుగ్రహం ---------------------------- 22
7. అంతర్వాణి ---------------------------- 24
8. ప్రవృత్తి ---------------------------- 26
9. సుగమం ---------------------------- 27
10. విముక్తి ---------------------------- 29
11. మనోదర్పణం ---------------------------- 31
12. కాలం తీరు ---------------------------- 33
13. అన్వేషులు ---------------------------- 34
14. జిజ్ఞాస ---------------------------- 36
15. రెండు మార్గాలు ---------------------------- 39
16. సాధన ---------------------------- 41
17. ఒక దర్శనం ---------------------------- 42
18. అవతరణం ---------------------------- 44
19. తెలిసీ తెలియక ---------------------------- 45
20. వాళ్ళూ – మనమూ ---------------------------- 46
21. చివరివరకూ... ---------------------------- 48
22. సత్యానికి దూరంగా ---------------------------- 49
23. పంచకోశాలు ---------------------------- 50
24. అజేయం ---------------------------- 51
25. సాన్నిధ్యం ---------------------------- 52
26. ఆ క్షణం ---------------------------- 53
27. సమర్పణ ---------------------------- 54
28. ఎవరైతేనేం! ---------------------------- 55
29. సార్థకం ---------------------------- 56
30. నాకు కావల్సిందే! ---------------------------- 57

# గుప్పెడంత మనసు

కన్నీళ్ళు కార్చడం నేర్పామంటే
ప్రతి చిన్న కారణానికీ
కదలి కదలి ఏడుస్తుంది
నవ్వడం నేర్పామంటే
ప్రపంచంలో నవ్వదగిన విషయాలు దొరకక
నిరాశ పడుతుంది

కాస్తంత చురుకుదనం నేర్పామంటే
చుక్కల్ని తాకి వస్తానని గొడవ చేస్తుంది
భరించలేక పరాకు నేర్పితే
పక్కనే వున్న ఆనందాన్ని కూడా
అందుకోలేని పిచ్చిదవుతుంది

ఆదర్శాలు నేర్పామంటే
అవనిలో మన బ్రతుకు
దుర్భరం చేస్తుంది
అవసరాలే తెలియచెప్తే
నరకంలో కూడా
మనకు చోటు లేకుండా చేస్తుంది

గుప్పెడంత మనసు...
దానిగురించి
ఆలోచించడం మొదలు పెట్టామా
బ్రతుకంతా దానికే సరిపోతుంది
ఎందుకొచ్చిన గోల అని
పట్టించుకోకుండా వదిలేశామా
బ్రతుకుకి అర్థమే లేకుండా పోతుంది.

*ఈ మాట– సెప్టెంబర్ 2008*

# నా ఇల్లు

**అ**క్కడ...
నా అలసటని అనుమానంగా
ఆలోచనని అపహాస్యంగా చూస్తారు
నా ఆదుర్దాని అనవసరంగా
అశ్రువుల్ని అనర్థంగా భావిస్తారు

ఆశయాలూ, ఆదర్శాలూ
నాకు సంబంధించిన మాటలు కాదంటారు
విజయాలూ, విశిష్టతలూ
నాకు తెలియాల్సిన పని లేదంటారు

గడియారంలో అన్నిటికన్నా పెద్దముల్లు
నా కాళ్ళకన్నా వేగంగా తిరిగితే
అసహనం చూపిస్తారు
చిగురుకొమ్మ నుంచి పూవు రాలిన శబ్దం
నా మాట కన్నా సుతిమెత్తగా ధ్వనిస్తే
చిరాకు పడతారు

చైత్రమాసపు సూర్యుడు
నాకన్నా ముందు నిద్ర లేస్తే
నొసలు ముడుస్తారు
అమాస ముందు నాటి చంద్రుడు
నాకన్నా తక్కువ దర్పంతో కనిపిస్తే
అదిరిపడతారు

నన్ను నేను తెలుసుకొనేంత జ్ఞానం
నాకేనాడూ కలగకుండా
పాటుపడతారు
నన్ను నేను మరచిపోయేంత ఆనందం
అసలెక్కడయినా వుంటే...



అది నాదాకా రాకుండా
కోట కడతారు
అయినా సరే...
అంతకన్నా గొప్ప చోటు
అవనిలో నాకెక్కడా దొరకదంటారు
అపనమ్మకం నిలువునా తొలిచేస్తున్నా
అదే నా ఇల్లని
నన్నందరూ నమ్మమంటారు.

*ఈ మాట–జులై 2003*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=520**